RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 372 | సోమవారం 04 మే 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

# నేడే కౌంటింగ్...

## బెంగాల్, తమిళనాడుపైనే అందరి దృష్టి

- ఎగ్జిట్ పోల్స్‌లో బెంగాల్‌లో బీజేపీ, కేరళలో యూడీఎఫ్‌కు మొగ్గు, హోరాహోరీ అంచనాలు
- తమిళనాడులో నటుడు విజయ్ పార్టీ టీవీకే రాకతో మారిన రాజకీయ సమీకరణాలు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద కనీవినీ ఎరుగని రీతిలో మూడంచెల భద్రతా వ్యవస్థ
- బెంగాల్‌లోని ఫాల్టాలో రీపోలింగ్ కారణంగా 293 స్థానాలకే ఓట్ల లెక్కింపు

2




దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు సమయం ఆసన్నమైంది. పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ రేపు (మే 4) ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం 823 అసెంబ్లీ స్థానాల భవితవ్యాన్ని తేల్చే ఈ లెక్కింపు కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఏప్రిల్ నెలలో పలు దశల్లో ఈ రాష్ట్రాల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.

## మస్కట్ లో మహిళ వేదనకు స్పందించిన పవన్ కల్యాణ్

- మస్కట్‌లో వేధింపులకు గురవుతున్న అన్నమయ్య జిల్లా మహిళ
- రక్షించాలంటూ పవన్ కళ్యాణ్‌కు వీడియో ద్వారా విజ్ఞప్తి
- వెంటనే స్పందించి అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు
- స్వదేశానికి రప్పించేందుకు వేగంగా చర్యలు
- భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు



2

## దేశవ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ పరీక్ష

- మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పరీక్ష
- హాజరైన 20 లక్షలకు పైగా విద్యార్థులు
- 25 పట్టణాల్లో 180 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ
- పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన నిబంధనలు అమలు



2

## అమరావతి చంద్రబాబుకు బంగారు బాతు: కాకాణి గోవర్ధన్ రెడ్డి

- వైసీపీని గొడ్డలి పార్టీ అనడంపై చంద్రబాబుపై కాకాణి ఫైర్
- చంద్రబాబు ఒక గడ్డపారలా ప్రజాధనాన్ని తవ్వుతున్నారని విమర్శ
- అమరావతి నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపణ
- చదరపు అడుగుకు రూ. 20,489 చెల్లించడంపై అభ్యంతరం
- ఎన్నికల్లో ప్రజలు వైసీపీకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేసిన కాకాణి

వైసీపీని 'గొడ్డలి పార్టీ' అని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ తీవ్రంగా స్పందించింది. చంద్రబాబే ఒక గడ్డపారలా మారి ప్రభుత్వ ఖజానాను, ప్రజా సంక్షేమాన్ని తవ్వి తీస్తున్నారని వైసీపీ ఎదురుదాడికి దిగింది. ఆదివారం నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు

2



## భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో

# నవ శకం..

### విజయవంతంగా నింగిలోకి 'మిషన్ దృష్టి'

- బెంగళూరు స్టార్టప్ గెలాక్సీఐ స్పేస్ 'మిషన్ దృష్టి' శాటిలైట్ విజయవంతం
- స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా నింగిలోకి ప్రయోగం
- దేశంలోనే ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌గా రికార్డు
- ఇది భారత యువత ఆవిష్కరణల పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనమన్న ప్రధాని మోదీ
- ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ టెక్నాలజీ కలిగిన శాటిలైట్‌గా గుర్తింపు



2

భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ 'గెలాక్సీఐ స్పేస్' అభివృద్ధి చేసిన 'మిషన్ దృష్టి' శాటిలైట్‌ను ఆదివారం విజయవంతంగా ప్రయోగించారు. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. దేశీయ ప్రైవేట్ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థలో ఇది ఒక కీలక ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

## నాకు ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత:

### –వినేశ్ ఫోగాట్ తీవ్ర హెచ్చరిక

- గొండాలో జరిగే టోర్నీలో తన భద్రతపై వినేశ్ ఫోగాట్ ఆందోళన
- నాకు, నా బృందానికి ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరిక
- బ్రిజ్ భూషణ్ ఆధ్వర్యంలో టోర్నీలో రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపణ
- లైంగిక వేధింపుల కేసులో బాధితుల్లో తానూ ఒకరినని తొలిసారి వెల్లడి



2

భారత రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కంచుకోట అయిన గొండాలో జరగబోయే నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ పై ఏస్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ టోర్నీలో తనకు గానీ, తన బృందానికి గానీ ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే.. దానికి కేంద్ర ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖనే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె తీవ్ర స్వరంతో హెచ్చరించింది.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
ఆదివారం 03 మే 2026

# నేడే కౌంటింగ్...

**హోరాహోరీ పోరు.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు**

ఈ ఐదు రాష్ట్రాల్లో అందరి దృష్టి పశ్చిమ బెంగాల్, తమిళనాడుపైనే కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు నడిచింది. టీఎంసీ 200కు పైగా సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుండగా, చాలా ఎగ్జిట్ పోల్స్ బీజేపీ విజయం సాధించే అవకాశం ఉందని అంచనా వేశాయి.

మరోవైపు, తమిళనాడులో అధికార డీఎంకే కూటమి మరోసారి అధికారం నిలబెట్టుకోవాలని చూస్తుండగా, నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) రంగ ప్రవేశంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. కొన్ని పోల్స్ టీవీకే ఆధిక్యం కనబరుస్తుందని అంచనా వేయడం గమనార్హం.

ఇక కేరళలో పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్‌ను కాదని, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికారం దక్కవచ్చని పోల్స్ చెబుతున్నాయి.

అసోంలో హిమంత బిశ్వ శర్మ సారథ్యంలోని బీజేపీ కూటమి సునాయాసంగా అధికారాన్ని నిలబెట్టుకుంటుందని, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమికే విజయావకాశాలున్నాయని అంచనాలు వెలువడ్డాయి.

**తమిళనాడులో భారీ ఏర్పాట్లు**

తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాల ఓట్ల లెక్కింపు కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చన పట్నాయక్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 62 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, 8:30 గంటల నుంచి ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది.

ఈ ప్రక్రియ కోసం సుమారు 1.25 లక్షల మంది సిబ్బందిని, లక్ష మంది పోలీసులను మోహరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. బయటి వలయంలో స్థానిక పోలీసులు, గేట్ల వద్ద రాష్ట్ర సాయుధ పోలీసులు, కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర సాయుధ పోలీసు బలగాలు పహారా కాయనున్నాయి. తొలిసారిగా, క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు వ్యవస్థ ద్వారా మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తారు.

**పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యేక చర్యలు**

పశ్చిమ బెంగాల్‌లోనూ ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 77 కౌంటింగ్ కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. అయితే, ఫాల్టా నియోజకవర్గంలో మే 21న రీపోలింగ్ ప్రకటించినందున, సోమవారం 294 స్థానాలకు గాను 293 స్థానాలకే ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఫాల్టా ఫలితాలు మే 24న వెలువడనున్నాయి.

బెంగాల్‌లో కూడా మూడంచెల భద్రతను అమలు చేస్తున్నారు. కౌంటింగ్ రూమ్‌లలోకి కేవలం కేంద్ర బలగాలను, బయట రాష్ట్ర, కేంద్ర బలగాలను మోహరించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను పూర్తిగా నిషేధించారు. 2021 ఎన్నికల తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలను దృష్టిలో ఉంచుకుని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు రాష్ట్రంలో 700 కంపెనీల కేంద్ర బలగాలను కొనసాగించాలని ఈసీ నిర్ణయించింది. మొత్తం మీద, సోమవారం ఉదయం లెక్కింపు ప్రారంభమై, సాయంత్రానికి ఫలితాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో నవశకం..

సుమారు 190 కిలోల బరువున్న 'మిషన్ దృష్టి', ఇప్పటివరకు ఒక భారతీయ ప్రైవేట్ సంస్థ నిర్మించిన అతిపెద్ద ఉపగ్రహంగా రికార్డు సృష్టించింది. అంతేకాకుండా, ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి 'ఆప్టోసార్' (రాజ్‌శీూా=) టెక్నాలజీ కలిగిన శాటిలైట్ కావడం విశేషం. ఈ విజయంతో గెలాక్సీఐ స్పేస్, అంతరిక్ష సాంకేతికతలో సరికొత్త హద్దులను చెరిపేస్తున్న స్టార్టప్‌ల సరసన నిలిచింది. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. గెలాక్సీఐ వ్యవస్థాపకులు, యావత్ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్'లో స్పందిస్తూ, "మన అంతరిక్ష ప్రయాణంలో గెలాక్సీఐ వారి మిషన్ దృష్టి ఒక ప్రధాన విజయాన్ని సూచిస్తుంది. ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ శాటిలైట్, భారతదేశంలో ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించడం మన యువత ఆవిష్కరణల పట్ల, దేశ నిర్మాణం పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనం. గెలాక్సీఐ వ్యవస్థాపకులకు, మొత్తం బృందానికి నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ పరీక్ష

దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యూజీ 2026 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ) ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన ఈ పరీక్ష, సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

ఈ ఏడాది దేశవ్యాప్తంగా 552 నగరాలు, 14 అంతర్జాతీయ కేంద్రాల్లో కలిపి సుమారు 20 లక్షల మందికి పైగా విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ కోసం ఎన్‌టీఏ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. విద్యార్థులను ఉదయం 11 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. మధ్యాహ్నం 1:30 గంటలకు గేట్లు మూసివేసి, ఆ తర్వాత వచ్చిన వారిని లోపలికి అనుమతించలేదు.పరీక్ష కేంద్రాల వద్ద డ్రెస్ కోడ్‌తో పాటు, ఇతర నిబంధనలను కఠినంగా అమలు చేశారు. అడ్మిట్ కార్డు, ఫొటో, ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉన్నవారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. విద్యార్థులకు 1:45 గంటలకు ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లు అందజేసి, 2 గంటలకు పరీక్ష ప్రారంభించారు. పరీక్ష ముగియడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## పాపిరెడ్డి నగర్‌లో ఫస్ట్ స్టెప్ ప్లే స్కూల్ ప్రారంభం

**హైదరాబాద్ సిటీ బ్యూరో -**



వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫస్ట్ స్టెప్ ప్లే స్కూల్‌ను గౌరవ పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ తాజా మాజీ కార్పొరేటర్లు శ్రీ నార్నె శ్రీనివాసరావు గారు, శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ గార్లు పాల్గొన్నారు. అలాగే నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, శ్రీ జ్యోతి తదితరులు హాజరయ్యారు.



## 10వ తరగతిలో రాష్ట్ర 4వ ర్యాంకు సాధించిన బెవర పూజకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందనలు

**హైదరాబాద్**

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఏబీవీ పురానికి చెందిన బెవర పూజ (తండ్రి: బెవర లోకేష్) 10వ తరగతి పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించిన సందర్భంగా, క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు గారు పూజను అభినందించారు.

## నాకు ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత:

ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేసిన వినేశ్ ఫోగాట్, మే 12 నుంచి 14 వరకు గొండాలో జరగనున్న టోర్నమెంట్‌లో తాను పాల్గొననున్నట్టు తెలిపింది. "బ్రిజ్ భూషణ్, ఆయన మనుషుల నియంత్రణలో జరిగే ఈ టోర్నీలో కష్టపడి ఆడే అథ్లెట్లకు న్యాయం జరగడం అసాధ్యం. ఎవరి మ్యాచ్‌కు ఎవరు రిఫరీగా ఉంటారు, ఎవరికి ఎన్ని పాయింట్లు వేస్తారు అనేదంతా వాళ్లే నిర్ణయిస్తారు" అని ఆమె ఆరోపించింది. క్రీడాకారుల వెయిట్ చెకింగ్ ప్రక్రియ కూడా పారదర్శకంగా జరగదనే అనుమానాన్ని ఆమె వ్యక్తం చేసింది.ఇదే వీడియోలో, బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలతో కోర్టులో ఫిర్యాదు చేసిన ఆరుగురు మహిళా రెజ్లర్లలో తానూ ఒకరినని వినేశ్ తొలిసారిగా వెల్లడించింది. "లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా మేము మూడేళ్ల క్రితమే గళమెత్తాం. కేసు విచారణలో ఉన్నందున ఇప్పటివరకు మాట్లాడలేదు. కానీ ఫిర్యాదు చేసిన ఆ ఆరుగురిలో నేనూ ఒక బాధితురాలిని" అని ఆమె స్పష్టం చేసింద.

బ్రిజ్ భూషణ్‌ను అధికారికంగా డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ పదవి నుంచి తొలగించినప్పటికీ, ఫెడరేషన్‌పై తనకే పట్టుందని ఆయన బహిరంగంగా చెబుతున్నా క్రీడా మంత్రిత్వ శాఖ ప్రేక్షకపాత్ర వహిస్తోందని వినేశ్ ఫోగాట్ విమర్శించారు.

## అడ్డగుట్టలో "అరేబియాన్ అరోమా పెర్ఫ్యూమ్స్ " షాప్ ఘన ప్రారంభం

హైదరాబాద్

హైదరాబాద్ నగరంలోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన అరేబియాన్ అరోమా పెర్ఫ్యూమ్స్ షాప్‌ను గౌరవ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు గారితో కలిసి గౌరవ పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఇటువంటి వ్యాపార సంస్థలు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమత నగర్ పార్క్‌లో నూతన వీధి దీపాల ప్రారంభం గాంధీ గారి చేతుల మీదుగా స్విచ్ ఆన్



**హైదరాబాద్ సిటీ** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ పార్క్‌లో రూ.2 లక్షల 20 వేల అంచనావ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు గారి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరవ పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సమత నగర్ కాలనీ పార్క్‌లో వీధి దీపాల ఏర్పాటు చాలా ఆనందదాయకమని తెలిపారు. ఈ దీపాల ద్వారా కాలనీ వాసులకు, ముఖ్యంగా రాత్రి వేళ పార్క్‌కు వాకింగ్‌కు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

వీధి దీపాల వెలుగులతో పార్క్‌కు కొత్త అందం చేకూరిందని, ప్రకాశవంతమైన కాంతులతో సమత నగర్ కాలనీ మరింత ఆకర్షణీయంగా మారిందని ఆయన అన్నారు. రాత్రి సమయంలో భద్రతతో కూడిన వాతావరణం కల్పించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

అలాగే పార్క్‌కు వచ్చే ప్రజల కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. హైదర్ నగర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని గాంధీ గారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మస్కట్ లో మహిళ వేదనకు స్పందించిన పవన్ కల్యాణ్

కుటుంబ పోషణ కోసం మస్కట్ వెళ్లిన ఓ తెలుగు మహిళ అక్కడ తీవ్ర వేధింపులకు గురవుతూ, తనను కాపాడాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పంపిన వీడియో సందేశంపై ఆయన తక్షణమే స్పందించారు. ఆమెను వెంటనే స్వదేశానికి రప్పించాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం గ్రామానికి చెందిన దూదేకుల షెహనాజ్ అనే మహిళ, పని చేసే చోట యజమానుల వేధింపులు తాళలేకపోయింది. "పవన్ కల్యాణ్ అన్నా కాపాడన్నా" అంటూ రోదిస్తూ ఆమె సోషల్ మీడియా ద్వారా పంపిన వీడియో ఉప ముఖ్యమంత్రిని కదిలించింది. తనకు తిండి, నీళ్లు కూడా పెట్టకుండా కొడుతున్నారని, ప్రాణాలు పోయేలా ఉన్నాయని ఆమె తన ఆవేదనను వెలిబుచ్చారు.ఈ వీడియో చూసి చలించిన పవన్ కల్యాణ్, షెహనాజ్‌ను వెంటనే స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఉప ముఖ్యమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. అధికారులు వెంటనే షెహనాజ్ భర్త ద్వారా ఒమన్‌లోని ఏజెంట్‌తో మాట్లాడారు. అదే సమయంలో, మస్కట్‌లోని భారత దౌత్య కార్యాలయాన్ని, భారత విదేశాంగ శాఖ అధికారులను సంప్రదించి, ఆమెను వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.షెహనాజ్‌ను సురక్షితంగా స్వదేశానికి రప్పించే ఈ ప్రక్రియను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## మేడే సందర్భంగా కార్మిక నాయకులను సన్మానించిన రివర్ సైడ్ రోటరీ క్లబ్ నాయకులు

బూర్గంపాడు మండలం ,

మే డే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని

రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ నాయకులు ఐటిసి పిఎస్‌పీడీ కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు నాయకత్వం వహిస్తున్న కార్మిక నాయకులను ఈ రోజు ఘనంగా సన్మానించారు.ఎవరి సంపాదన, ఎవరి కుటుంబం వారిది అంటూ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలతో నిండినటువంటి ప్రస్తుత సమాజంలో తోటి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వారి హక్కులను కాపాడేందుకు తమ సమయాన్ని వెచ్చించి కా కాంట్రాక్టు కార్మికుల తరఫున పోరాడుతున్న కాంట్రాక్టు కార్మిక నాయకులైన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పాటీ సోమిరెడ్డిని, జేఏసీ జాయింట్ కన్వీనర్లు అయిన సానికొమ్ము రామచంద్రారెడ్డి, సర్వేశ్వరరావు, బల్లెం నాగయ్య, ఎస్కే పాషా తదితరులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల మాజీ రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ మరియు ప్రస్తుత రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ అధ్యక్షులు డాక్టరేట్ భూశిరెడ్డి శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ, నాయకత్వం అనేది కత్తి మీద సాము వంటిదని డాక్టరేట్ డా బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. సందర్భాన్ని బట్టి స్పందించాలని, తాము పనిచేసే కంపెనీ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కార్మికుల ఇబ్బందులను హక్కులను కంపెనీ దృష్టికి తీసుకువెళ్లి, యాజమాన్యాన్ని ఒప్పించి తమను నమ్మిన కార్మికులను మెప్పించే విధంగా సామరస్య వివాద రహిత ఒప్పందాలను చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టరేట్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా నాయకులు డాక్టర్ మడిపెద్ద రమేష్ , రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ కాబోయే అధ్యక్షులు రొటేరియన్ ధనకొండ రాఘవయ్య భవిష్యత్తు రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ అధ్యక్షులు బాచినేని రామకృష్ణ , రోటరీ సభ్యులు రవికుమార్ తదితరులతో పాటు అనేకమంది కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.




## అమరావతి చంద్రబాబుకు బంగారు బాతు:

.చంద్రబాబు, టీడీపీ నేతలు వైసీపీని హత్యారాజకీయాలు చేసే గొడ్డలి పార్టీగా అభివర్ణిస్తున్నారని, కానీ వాస్తవానికి చంద్రబాబే ఒక గడ్డపారకు చిహ్నమని కాకాణి విమర్శించారు. అమరావతి ప్రాజెక్టు చంద్రబాబుకు, ఆయన బృందానికి ఒక బంగారు బాతుగా మారిందని ఆరోపించారు. ఒకవైపు పెంచిన కాంట్రాక్టుల ద్వారా ప్రజాధనాన్ని దోచుకుంటూ, మరోవైపు విద్య, వైద్యం, రైతులు, మహిళలు, యువతను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.అమరావతిలో చదరపు అడుగు నిర్మాణానికి దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 20,489 చెల్లిస్తున్నారని, సాధారణంగా దీనికి రూ. 4,500 మాత్రమే ఖర్చవుతుందని కాకాణి అన్నారు. తెలంగాణ సచివాలయం, పార్లమెంట్ భవనం నిర్మాణ ఖర్చులు కూడా ఇంతకంటే చాలా తక్కువని గుర్తుచేశారు. గతంలో తనకు అనుకూలంగా ఉన్నవారికే మళ్లీ కాంట్రాక్టులు కట్టబెట్టి, రేట్లు పెంచి వ్యవస్థీకృతంగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎన్టీఆర్ నుంచి పార్టీని, పదవిని లాక్కోవడంతో మొదలైన చంద్రబాబు తీరు మారలేదని, అవినీతి, కుట్రలు ఆయన నైజమని విమర్శించారు. టీడీపీ నిర్వహిస్తున్న మహానాడు వల్ల ప్రజలపై ఎలాంటి ప్రభావం ఉండదని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి సంపూర్ణ విజయాన్ని అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాకాణి ధీమా వ్యక్తం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
సోమవారం 04 మే 2026

# హిందువుల ఐక్యతే శాశ్వత పరిష్కారం

-: సద్గురు మహదేవ్ స్వామీజీ పిలుపు

**సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి -హిందూ ధర్మ పరిరక్షణ సమితి పోచమ్మకుంట బస్తి ఆధ్వర్యంలో ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం**

హనుమకొండ, మే 3:
దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న సామాజిక, సాంస్కృతిక సమస్యలకు సంఘటిత హిందూ సమాజంతోనే శాశ్వత పరిష్కారం సాధ్యమని ఆధ్యాత్మికవేత్త సద్గురు మహదేవ్ స్వామీజీ అన్నారు. శనివారం సాయంత్రం హనుమకొండ హనుమాన్ నగర్‌లోని దాసాంజనేయ స్వామి ఆలయ మైదానంలో సాయంత్రం ఆత్మకూర్ దేవేంద్ర చారి అధ్యక్షతన నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. హిందూ ధర్మ పరిరక్షణ సమితి పోచమ్మకుంట బస్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి, భవ్యతల సమ్మేళనంగా నిలిచింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సద్గురు మహదేవ్ స్వామీజీకి కమిటీ సభ్యులు, జాగృతి మహిళలు కోలాటాల మధ్య, కరతాళ ధ్వనులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సద్గురు మహదేవ్ స్వామీజీ మాట్లాడుతూ.. హిందువుల ఐక్యతే భవిష్యత్తుకు బలమని స్పష్టం చేస్తూ, సనాతన ధర్మ విలువలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ప్రాముఖ్యంగా ఉద్ఘాటించారు.
మహిళల పాత్ర, కుటుంబ బాంధవ్యాల పరిరక్షణ, ధర్మ సంరక్షణలో సమాజం తీసుకోవాల్సిన బాధ్యతలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు.






సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలంటే ఐక్యతే ప్రధాన మార్గమని హితవు పలికారు. దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం సంఘటిత హిందూ సమాజ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హిందూ ధర్మం, భారతదేశం విడదీయరాని తత్వాలని, ఒకటి ఆత్మ అయితే మరొకటి దేహమని అన్నారు. హిందూ ధర్మం గొప్పతనం "కలిసి బ్రతకడం బ్రతకనివ్వడం" అనే విలువలలో ప్రతిఫలిస్తుందని చెప్పారు. ఇతర మతాలను కూడా ఆదరించి, ఆశ్రయం ఇచ్చిన విశాల హృదయం హిందూ ధర్మానిదేనని పేర్కొన్నారు. అయితే కాలక్రమేణా ఆశ్రయం పొందిన వారే ఆక్రమణ ధోరణితో హిందువులపై దాడులు, మత మార్పిడులు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే హిందువులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ విభాగ సంపర్క్ ప్రముక్ జూలపెల్లి కరుణాకర్ రావు, రాష్ట్ర సేవిక సమితి జిల్లా నాయకురాలు వాంకుడోత్ జ్యోతి తమ సందేశంలో ప్రపంచంలోనే అత్యున్నత కుటుంబ వ్యవస్థ, వైవాహిక సంప్రదాయాలు భారతదేశానికి ఉన్నప్పటికీ ప్రస్తుతం కుటుంబ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సంఘటిత హిందూ సమాజం కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు



## ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం

-జర్నలిస్టులకు ఘన సన్మానం

ఉప్పల్, మే 03: ఉప్పల్ ప్రెస్ క్లబ్ ( ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ ) ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం ఘనంగా జరిగింది. చిలుకానగర్‌లోని నోవా బ్లాంకెట్ హాల్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డెపల్లి కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, చిల్కానగర్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జల్లి మోహన్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా జర్నలిస్టులను ఘనంగా సన్మానించి మెమొంటో డైరీ లను అందజేసి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, జల్లి మోహన్ లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నిజాలను వెలికితీసి ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అభినందించారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన జర్నలిస్టులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మెమంటోలను, డైరీలను అందచేశారు. కొంతమంది సీనియర్ పాత్రికేయులు తమ అనుభవాలను పంచుకుంటూ, యువ జర్నలిస్టులు నిజాయితీతో, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు పయ్యావుల సంతోష్, కీర్తి సంతోష్ రాజ్, జిఎస్ నాగరాజు లతో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలి.

**-గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి .శ్రీను నాయక్.**



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి చిలకలూరి పేట :
పెంచిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి .శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా చూడాలని, పెంచిన ధరల వల్ల సామాన్యులపై పడే అదనపు భారాన్ని నివారించాలని కోరారు. 2002లో కేంద్ర ప్రభుత్వం చమురు ధరలపై నియంత్రణ ఎత్తివేసి మార్కెట్ కు అప్పగించిన తరుణంలో, అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గితే దేశీయంగా తగ్గుతాయని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి రాకముందు క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్ కు 109 డాలర్లు ఉన్నప్పుడు పెట్రోల్, గ్యాస్ ధరలు 60 నుండి 70 రూపాయల మధ్య ఉండేవని, కానీ ప్రస్తుతం అంతర్జాతీయంగా ధరలు తగ్గినా దేశీయంగా మాత్రం 100 నుండి 110 రూపాయల వరకు పెంచి ప్రజలపై భారం మోపుతున్నారని విమర్శించారు. తాజా కమర్షియల్ గ్యాస్ ధరల పెంపు వల్ల చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, దీని ప్రభావం పరోక్షంగా సామాన్య ప్రజలపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని, గతంలో ఉన్న గ్యాస్ రాయితీలను పునరుద్ధరించాలని శ్రీను నాయకు డిమాండ్ చేశారు



## వి. హనుమంతరావు ను ఘనంగా సత్కరించిన మున్నూరుకాపు నేతలు

హైదరాబాద్, మే 03: సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపుల ఆశాజ్యోతి వి. హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) గా నియమితులైన సందర్భంగా పలువురు మున్నూరుకాపు సంఘం నేతలు ఆదివారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యదర్శి చెలిమెల మహేష్ కుమార్, దూల్ పేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెలిమెల ప్రదీప్ కుమార్, మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు, బిజెపి సీనియర్ నేత గోపిశెట్టి ప్రమోద్, సున్నం దేవీ మోహన్, పడాల వెంకటేశ్వరరావు తదితరులు హనుమంతరావును ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యం




హైదరాబాద్, మే 03: శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు నూతనంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్ల నారాయణస్వామి, తోలుపునూరి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించాలి



తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్.

హైదరాబాద్, మే 03: కాచిగూడ లోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించి మున్నూరుకాపులకు అప్పగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం మున్నూరుకాపు పటేల్స్ ప్రతినిధి బృందంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) వి.హనుమంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. అనతంతరం వి. హనుమంతరావు ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ఎండోమెంట్ పరిధిలో ఉండటంతో విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించే వరకు దేవాదాయ శాఖ ఈఓ స్థానంలో ట్రస్ట్ బోర్డు ను ఏర్పాటు చేసి మున్నూరుకాపులకు అప్పగించాలని ఆయన కోరారు. ఈ విషయంలో మున్నూరుకాపు భీష్మపితామహులు వి.హనుంతరావు చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. రాజారామ్, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్ కుమార్ పటేల్, పి. పోచాలు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రటి ఎండలో వడదెబ్బతో కుప్పకూలిన రైతు మృతి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 3:-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఎండ తీవ్రత మధ్య వడ్లు వారబోస్తున్న రైతు గౌరయ్య (67) అకస్మాత్తుగా కుప్పకూలి మృతి చెందాడు.
సమాచారం ప్రకారం, గౌరయ్య తన భార్యతో కలిసి ధాన్యాన్ని ఎండలో ఆరబెడుతూ ఉండగా, వర్షం వచ్చే సూచనలు కనిపించడంతో వడ్ల కుప్పను సర్దేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఎర్రటి ఎండ తీవ్రతను తట్టుకోలేక ఒక్కసారిగా కిందపడిపోయాడు. వెంటనే స్థానికులు స్పందించి సహాయం అందించేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. స్థానికుల అనుమానం ప్రకారం, తీవ్ర ఎండ కారణంగా వడదెబ్బ తగిలి గౌరయ్య మృతి చెందినట్లు భావిస్తున్నారు. ఈ ఘటన గ్రామంలో విషాద ఛాయలు నింపింది. రైతు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు.

## సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధిని ఎల్బీనగర్ మే 3:
రంగారెడ్డి జిల్లా కొత్తపేట డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నూతనంగా ప్రారంభమైన సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ వైద్య సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్థాయి యూరాలజీ, నెఫ్రాలజీ వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా యూరాలజీ, కిడ్నీ సంబంధిత చికిత్సలు ఒకే వేదికపై ఆధునిక సదుపాయాలతో అందించబడటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. వైద్యరంగంలో ఇటువంటి ప్రత్యేక సంస్థలు పెరగడం సమాజ ఆరోగ్యాభివృద్ధికి దోహదపడుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు సూర్య ప్రకాష్ ని, వైద్య బృందాన్ని సుధీర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, భారాస నాయకులు మహేష్ రెడ్డి, ఇతర నాయకులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక పురోగతి మన లక్ష్యం:

## -తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే3 )తుమ్మలూర్:
ఈరోజు మన తుమ్మలూర్ గ్రామంలో లిమ్యాక్ ( ఎం ఎ సి ) ప్రాజెక్ట్‌లి ప్రతినిధులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, చిన్నారులతో ముఖాముఖి మాట్లాడి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.

**ముఖ్య అంశాలు:**

నూతన గుడి నిర్మాణం:లి మన గ్రామంలో నిర్మించతలపెట్టిన లినూతన దేవాలయ నిర్మాణలి పనుల గురించి గ్రామస్థులతో చర్చించాము. ఈ పవిత్ర కార్యానికి అయ్యే ఖర్చు విషయంలో గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తమ వంతు ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇవ్వడం చాలా సంతోషకరం. మనందరి సమిష్టి కృషితో త్వరలోనే భవ్యమైన ఆలయాన్ని నిర్మించుకుందాం.

-ఆరోగ్యం & పోషకాహారం:లి మహిళలు మరియు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించాము. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ
పోషకాహారం తీసుకోవాలని, ముఖ్యంగా తల్లులు తమ పిల్లల ఆహారం విషయంలో జాగ్రత్తలు



వహించాలని అవగాహన కల్పించాము.

-గ్రామ సందర్శన:లి గ్రామంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించి, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించాము. మన ఊరిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి మా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుంది.

-కృతజ్ఞతలు:లితుమ్మలూర్ గ్రామ సందర్శనకు వచ్చి, అభివృద్ధిలో భాగస్వాములవుతున్న
చమ్యాక్ ( ఎం ఎ సి ) ప్రాజెక్ట్ వారికి మా గ్రామ



పంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

౧ "దైవ చింతనతో పాటుగా, ప్రజల ఆరోగ్యం మరియు గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుదాం

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కదారి జంగయ్య యాదవ్ మాజీ ఉపసర్పంచ్ గంట వెంకట్ రెడ్డి ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి మద్ది విద్యాసాగర్ రెడ్డి ." గోల్కొండ రఘువీర్ కోమెడీ రామచంద్రారెడ్డి మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మహిళా తల్లులు యువకులు చిన్నపిల్లలు పాల్గొన్నారు

లిఇట్లు,లి
లితుమ్మటి అండాలు కృష్ణ యాదవ్‌లి
సర్పంచ్, తుమ్మలూర్ గ్రామం.



# భూ కబ్జాదారులకు మేలు చేస్తోందా హైడ్రా చర్యలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 3:-
హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో హైడ్రా చర్యలు వివాదాస్పదంగా మారుతున్నాయి. ప్రజయ్ గుల్మోహర్ కాలనీ ప్రహరీ గోడ కూల్చివేత నేపథ్యంలో కార్ఖానా కుంట పరిరక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మాజీ శాసనసభ్యుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఈ అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల హైడ్రా కూల్చివేసిన ప్రజయ్ గుల్మోహర్ కాలనీ కాంపౌండ్ వాల్ మరియు కార్ఖానా కుంట పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఆయన, కాలనీ వాసులు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒకప్పుడు 7 ఎకరాల 20 గుంటల విస్తీర్ణం ఉన్న కార్ఖానా కుంట ప్రస్తుతం కేవలం 2 ఎకరాలకు మాత్రమే పరిమితమైందని పేర్కొన్నారు.కుంటను కాపాడాల్సిన హైడ్రా, ఇరిగేషన్ శాఖ అధికారులు అసలు సమస్యను పక్కనబెట్టి కాలనీ ప్రహరీ గోడపైనే దృష్టి సారించడం వెనుక కారణాలు ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధికి లాభం చేకూర్చడానికే ఈ చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు.

241 ఇళ్లతో ఉన్న ప్రజయ్ గుల్మోహర్ కాలనీకి ప్రహరీ గోడ కూల్చివేతతో భద్రతా సమస్యలు తలెత్తాయని, గత 15 సంవత్సరాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని విమర్శించారు. అధికారులు తక్షణమే తమ విధానాన్ని మార్చుకోవాలని హెచ్చరించారు.

కార్ఖానా కుంటను రక్షించేందుకు, కాలనీ సమస్యల పరిష్కారానికి తాను పోరాటం కొనసాగిస్తానని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృపాసాగర్, కార్యదర్శి శివరామకృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు ఈదమ్మల బలరామ్, కళ్లెం ప్రభాకర్ రెడ్డి, పాశం దామోదర్, అనంతుల వెంకటేశ్వర్ రెడ్డి, రావుల గోపాల్ గౌడ్, దేశారం బాలకృష్ణ, పిల్లి నగేష్, మాద్గుల వెంకటేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, జోర్క రాము, ఎండి ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

రాయికోడ్ :మే 03)
అదివారం మండల కేంద్రమైన రాయికోడ్ లో గ్రామా బి ఆర్ ఎస్ నాయకులు మండలి అంజయ్య కుమారుడు కుమార్ దుర్గాభవాని వివాహానికి, పాలడుగు రమేష్ సోదరుడు బోయినీ విఠల్ భాగ్యలక్ష్మి కుమారుల నూతన వస్త్రధారణ కార్యక్రాలకు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై నూతన ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు స్వీకరించరు.కార్యకర్తలకు పార్టీ ఎల్లవేల అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు లింగన్న, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కె శంకర్ మాజీ వరం ఛైర్మెన్ తుకారాం, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేష్, నాయకులు సంగమేశ్వర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుగ్గెల్లిలో అట్టహాసంగా 170వ పల్లె సంకీర్తన

జహీరాబాద్, మే 3:
జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు 170 వ పల్లె సంకీర్తన అట్టహాసంగా జరిగింది. గ్రామ హనుమాన్ మందిరం నుండి ప్రారంభమైన శోభాయాత్ర గ్రామ ప్రధాన వీధుల గుండా సాగి తిరిగి మందిరానికి చేరుకొంది. శోభాయాత్ర అసాంతం భక్తి భావనలో కొనసాగింది. కృష్ణ కీర్తనలు పాడుతూ చిన్నారులు చేసిన నృత్య అభినయం గ్రామస్థులను కట్టిపడవేసింది. ప్రభుపాదుల వారి ప్రార్థనతో ప్రారంభమైన సంకీర్తన నర్సింహా ప్రణామంతో ముగిసింది.

# వివాహ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్

ఝరాసంగం
గంగాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ సోదరులు బాలకృష్ణ వివాహ వేడుకలో పాల్గొన్న ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ మరియూ వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ గ్రామల అధ్యక్షులు,పార్టీ పెద్దలు,నాయకులు...అధే విధంగంగా కొల్లూరు చాకలి అనిల్ కుమార్తె వివాహ వేడుకలో ఎక్స్ ఎంపిటిసి సి హెచ్ రాజ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు దప్పూరు సంగమేష్, సర్పంచ్ చింతలగట్టు శివరాజ్, నవీత్ పాటిల్, వార్డు సభ్యులు వై నాగేష్, గ్రామ పెద్దలు ఎం బీరప్ప, కె బాబు, నర్సింహారెడ్డి, సి హెచ్ నర్సింలు, గాల్ రెడ్డి, సి హెచ్ పాండు, వెంకట్, తలారి బషప్ప మరియు గ్రామ పెద్దలు,గ్రామస్థులు పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించారు..బిలి



# జల్పల్లిలో ఆధ్యాత్మిక వాతావరణం, బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో సబితా ఇంద్రా రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 3:-
జల్పల్లి డివిజన్ 65 పరిధిలోని జల్పల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి హాజరై బొడ్రాయి దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సరిహద్దులను కాపాడుతూ, ప్రజలకు రక్షణగా నిలిచే గ్రామ దేవతగా బొడ్రాయి అమ్మవారిని భావిస్తారని తెలిపారు. జల్పల్లి గ్రామం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్



మాజీ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన గ్రామస్తులతో జల్పల్లి ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. భక్తి భావంతో గ్రామస్తులు ఏకమై నిర్వహించిన ఈ వేడుక గ్రామ ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది.

# కొంగర కలాన్‌లో లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

## -టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 3:-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగర కలాన్ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న 75వ బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవాల్లో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి, వేద మంత్రాల ఘోషల మధ్య దేవాలయం అంతా ఆధ్యాత్మిక శోభతో అలంకరించబడింది. పుష్పాలతో అలంకరించిన గర్భగుడి, దీపాలతో వెలిగిన మండపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అర్చకులు నిర్వహించిన యాగాలు,



హోమాలు, ప్రత్యేక అభిషేకాలు మహోత్సవాలకు మరింత వైభవాన్ని తీసుకొచ్చాయి. పూజల అనంతరం మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ బ్రహ్మోత్సవాలు గ్రామానికి ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని తీసుకువస్తాయని, ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంలో ఆలయాల పాత్ర విశేషమని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ఎమ్మెల్యే కుమారుడి వివాహ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి హాజరు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 3:-
అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ కుమారుడి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ శుభకార్యానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహ



వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో వైభవంగా సాగాయి.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకుని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం తో పాటు వేదికపైకి వెళ్లిన మల్రెడ్డి రంగారెడ్డి వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. వివాహ కార్యక్రమం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని వధూవరులకు తమ ఆశీస్సులు అందించారు. వివాహ వేడుకలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడటం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జీవితంలో సంతోషం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు

# పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి బలమైన స్థంభం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 3:-
ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాత్రికేయ సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛ, సత్యాన్వేషణ, సమాజహితం కోసం మీడియా నిర్వహించే పాత్ర అత్యంత కీలకమని ఒక సందేశంలో పేర్కొన్నారు. నిబద్ధత, ధైర్యం, బాధ్యతతో పనిచేసే పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని అన్నారు. నిజానిజాలను వెలికితీసి ప్రజలకు అందించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందుతూ, సమాజంలో చైతన్యం కలిగిస్తున్నారని వివరించారు. ప్రజల గొంతుకగా నిలిచి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికా రంగం సమాజ పురోగతికి ఎంతో కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా రంగానికి చెందిన వారందరికీ అభినందనలు తెలియజేశారు.



పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజంలో న్యాయం, పారదర్శకత పెంపొందించడంలో మీడియా పాత్ర మరింత బలపడాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
సోమవారం 04 మే 2026

# పేదవారికి కష్టమొస్తే అండగా నేనుంటా

**- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు- పార్టీలకతీతంగా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం**

**- ఇప్పటివరకు 10 కోట్లకు పైగా చెక్కులు అందించాం- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కందుకూరు టాప్**

**- ఎమ్మెల్యే చేతుల మీదుగా 39 మందికి 35.37 లక్షల సాయం**











కందుకూరు,
కందుకూరులోని టిడిపి కార్యాలయంలో 34వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఉదయం జరగగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు వాటిని స్వయంగా అందించారు. వలేటివారిపాలెం మండలం - 8 మందికి - 2,87,280/-, లింగసముద్రం మండలం - 5 మందికి - 1,79,919/-,కందుకూరు పట్టణం - 9 మందికి - 11,99,829/-,కందుకూరు రూరల్ - ముగ్గరికి - 8,72,278/-, గుడ్లూరు మండలం - నలుగురికి - 1,63,537/-,ఉలవపాడు మండలం - 10 మందికి - 8,35,031/- రూపాయల సహాయాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదవారికి కష్టమొస్తే తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఖరీదైన వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమతలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 1279 మందికి సుమారు 10 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించామని ఎమ్మెల్యే వివరించారు. అత్యవసర వైద్యం అందించేందుకు వీలుగా ఎల్ ఓ సి ద్వారా 87 మందికి 2 కోట్లకు పైగా ఇచ్చామన్నారు. ప్రభుత్వం ద్వారా సాయం అందుకున్న లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తుంటే, తనకెంతో సంతోషంగా ఉందని, పేదవారికి ఏ కష్టం వచ్చినా, ఆదుకోవడానికి తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ సహాయాలలో ప్రకాశం జిల్లాలో రెండవ స్థానంలో ఉన్నామని చెప్పారు. నెలనెలా జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుంచి ఈరోజు సంక్షేమానికి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసే స్థితికి వచ్చామంటే, అది ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్పతనం అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. పోలవరం, అమరావతి నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని, చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రూరల్ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ మాజీ అధ్యక్షుడు కంద్రా మాల్యాద్రి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, పార్టీ నాయకులు కూనం నరేంద్ర, చుండూరి శ్రీను, చిత్తారి మల్లికార్జున, అమరనేని రాములు, కంకణాల సుబ్బులు నాయుడు, నీలం బ్రహ్మారెడ్డి, కిలారి మాధవ, ఉమ్మనేని సుబ్బారావు, ఉమ్మడిపోలు హరిబాబు, మురారిశెట్టి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి





కందుకూరు,
కందుకూరు పట్టణంలోని తానికొండవారికొష్టాలుకు చెందిన మర్రిపూడి సింగయ్య, వసంతలక్ష్మి దంపతుల కుమారుడు చైతన్య, కుసుమాంజలి వివాహం పట్టణంలోని ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, నూతన దంపతులకు ఆశీర్వచనాలు అందజేశారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు









ఉలవపాడు,
జాతీయ రహదారిపై ఉలవపాడు మండలం కె. రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద దాతలు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ప్రయాణికులకు స్వయంగా మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా దాత, కె. రాజుపాలెం గ్రామ టిడిపి నాయకుడు కందలగడ్డ సాయి వరుణ్ ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఉలవపాడు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డికి రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు మంత్రిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దసాని మహేంద్ర, పార్టీ నాయకులు మార్టూరి కోటేశ్వరరావు, చలపతి, నారాయణరాజు, రాచగర్ల శివ, అమ్మనబ్రోలు రమేష్, అమ్మనబ్రోలు కిరణ్, పుల్లా వెంకట్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ములకలచెరువు మండల టాపర్ శ్రీ శారద హై స్కూల్ విద్యార్థి జె. అక్షయ.

తనకల్లు ,
2026 సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి జె. అక్షయ 592 మార్కులు సాధించి మొలకలచెరువు మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. పాఠశాల చైర్మన్ సనత్ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మా పాఠశాల విద్యార్థులు మండలం లో ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని ఆయన అన్నారు. 2023-24 సంవత్సరంలో 591 మార్కులు సాధించి జె. నాగలక్ష్మి , 2024-25 సంవత్సరంలో 592 మార్కులు సాధించి అజయ్ కుమార్ నాయక్ , 2025-26 సంవత్సరంలో జె అక్షయ 592 మార్కులు సాధించి హ్యాట్రిక్ విజయాలతో వరుసగా దూసుకుపోతున్న శ్రీ శారద హై స్కూల్. చదువుతోపాటు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న శ్రీ శారద హై స్కూల్ లో మీ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీవాణి సనత్ కుమార్ తెలిపారు.

## మెగా యూత్ ఫోర్స్ జాతీయ కన్వీనర్ అధ్వర్యంలో మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం.





తనకల్లు ,
ఈరోజు అనంతపురం నగరంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మెగా ఫ్యామిలీ అభిమానుల సమావేశం ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో మెగా ఫ్యామిలీ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభిమానులకు మరింత చేరువ చెయ్యడంలో మెగా యువత కీలక పాత్ర పోషించాలని సేవా కార్యక్రమాలే కాకుండా సామాజిక మాధ్యమాల్లో మెగా ఫ్యామిలీ పట్ల అనుచిత వాక్యాల చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనేలా మనం అంతా కృషి చెయ్యాలనే అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి గారి ఆదేశానుసారం జాతీయ స్థాయిలో వీజు+ూాఖుఎ ఖీూ=జజు అనే సంస్థను స్థాపించడం జరిగిందని చిరంజీవి గారిని దేశ వ్యాప్తంగా గుండెల్లో పెట్టుకొని అభిమానించే అభిమానులు ఉన్నారని అందులో భాగంగానే ఎన్నో సంవత్సరాల తరబడి ఆయన మీద అభిమానంతో నేటికీ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో సోషియల్ మీడియా ప్రాబల్యం పెరిగిందని గతంలో లాగా 200 రోజులు , 100 రోజులు , 50 రోజుల సినిమాలు ప్రస్తుతం రెండు వారాలు , ఒక వారం అనేలా సినిమా పరిస్థితులు మారిపోయాయి కావున ట్విట్టర్ , ఇన్స్టాగ్రామ్ వంటి డిజిటల్ మాధ్యమాల్లో తరచూ చురుగ్గా ప్రతి జిల్లాలో , నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు మెగా ఫ్యామిలీ విషయాలు మెగా అభిమానులకు తెలిపే విధంగా కృషి చెయ్యాలని , అదేక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత తరపున చాలా మంది అభిమానులు తమ తమ స్థాయిలో మెగా అభిమానుల బలోపేతం కోసం సీనియర్ అభిమానులు కృషి చేశారని మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ ఏడిద బాబీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అఖిల భారత రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవాని రవి కుమార్ గారు మాట్లాడుతూ " ఉమ్మడి అనంతపురం జిల్లాలో చాలా మంది మెగా సీనియర్ అభిమానులు , జూనియర్ అభిమానులు మెగా ఫ్యామిలీ కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గ్రౌండ్ లెవెల్ లో కష్టపడి పని చేస్తున్న యువతను ప్రోత్సహించి గుర్తింపు ఇవ్వాలని అందుకు అఖిల భారత చిరంజీవి యువత తరపున మెగా యూత్ ఫోర్స్ కు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు". కార్యక్రమం అనంతరం మెగా సీనియర్ అభిమానులను,నియోజక వర్గంలో మెగా ఫ్యామిలీ తరపున సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని మెగా అభిమానుల సమక్షంలో ఏడిద బాబీ గారు , భవాని రవి కుమార్ గారు,అంగడి చలపతి గారు , పాటిల్ సురేష్ గారు , ఇమామ్ హుస్సేన్ గారు, చంద్రమౌళి గారు , కాయగూరల లక్ష్మీ ప్రసాద్ గారు , శామీర్ గారు సత్కరించారు. ఈ మెగా యూత్ ఫోర్స్ మెగా అభిమానుల ఆత్మీయ సమావేశానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మెగా అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## లోకేష్ దూరదృష్టి నిర్ణయాలు విద్యారంగంలో విప్లవానికి నాంది

**-టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ వ్యాఖ్యలు**

ఆదోని, డివిజన్
రాష్ట్ర విద్యా వ్యవస్థను మూలాల నుంచి మార్చే దిశగా మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న దూరదృష్టి గల నిర్ణయాలు విద్యారంగంలో విప్లవానికి నాంది పలుకుతున్నాయని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.
అభివృద్ధి చెందిన దేశమైన సింగపూర్ లో అమలవుతున్న డిజిటల్ లెర్నింగ్, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, ప్రాజెక్ట్ ఆధారిత బోధన, ఆధునిక మూల్యాంకన విధానాలను అధ్యయనం చేయడానికి రాష్ట్రం నుంచి 37 మంది ఉత్తమ ఉపాధ్యాయులను పంపించడం సాధారణ విషయం కాదని, ఇది విద్యా రంగంలో గొప్ప మార్పులకు నాంది అని ఆమె తెలిపారు.
ఇప్పటి వరకు ఎప్పుడూ చూడని విధంగా విద్యా రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్‌ను విద్యారంగంలో దేశానికి ఆదర్శంగా నిలబెట్టడం ఖాయం అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## ఫతేనగర్‌లో ఘనంగా వివాహ వేడుక ప్రముఖుల ఆశీస్సులు

హైదరాబాద్ సిటీ
ఫతే నగర్ డివిజన్‌కు చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ చపే సతీష్ గారి కుమార్తె వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి శాసనసభ్యులు శ్రీ మాధవరం కృష్ణారావు, ఫతే నగర్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మూసపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, కంచి బిక్షపతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# రాష్ట్రంలో 5 వేల ఆలయాల పునర్నిర్మాణం

**- మరో 800 ఆలయాల పునరుద్ధరణ- శ్రీవాణిట్రస్ట్ ద్వారా భజన మందిరాలకు శ్రీకారం**

**- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి**

**- ఎమ్మెల్యే ఇంటూరితో కలిసి ఉలవపాడులో నూతన రథాన్ని ప్రారంభించిన మంత్రివర్యులు**

**- నియోజకవర్గంలో 9 ఆలయాల పునర్నిర్మాణానికి 8.4 కోట్లు మంజూరు చేశామన్న ఆనం**










ఉలవపాడు,
ఉలవపాడులోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానానికి నూతనంగా తయారుచేసిన రథాన్ని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.ప్రస్తుతం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని నేతలు ప్రారంభించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో, 80 లక్షల సి జి ఎఫ్ నిధులతో రథాన్ని తయారు చేయించామని మంత్రి తెలిపారు. 26 అడుగుల పొడవు, 11.5 పొడవుల వెడల్పుతో, వందేళ్లపాటు నిలిచేలా అత్యంత సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు.అనంతరం వేలాదిమంది భక్తుల గోవింద నామస్మరణ మధ్య నూతన రథోత్సవం కన్నుల పండుగలా జరిగింది. అంతకుముందు వేణుగోపాల స్వామి ఆలయంలో మంత్రి, ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆలయాల పునర్నిర్మాణం, పునరుద్ధరణ, అర్చకులు మరియు పూజారుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒక్క ఆలయానికి కనీసం సున్నం కూడా వేయలేదని విమర్శించిన మంత్రి సనాతన ధర్మం, హిందు మతానికి వ్యతిరేకంగా ప్రచారం జరిగిందని విమర్శించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంచేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు.కందుకూరు నియోజకవర్గంలో 9 ఆలయాల పునర్నిర్మాణానికి 8.40 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. త్వరలోనే మరో 30 ఆలయాలకు నిధులు ఇవ్వబోతున్నట్లు చెప్పారు. అలాగే దీపధూప నైవేద్యాల కింద, 50 వేల కంటే ఆదాయం తక్కువ ఉన్న నియోజకవర్గంలోని 49 ఆలయాలకు ప్రతినెల 10వేల రూపాయలు చొప్పున 58.80 లక్షలు విడుదల చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. అలాగే నాలుగు గ్రామాల్లో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా భజన మందిరాలు నిర్మించబోతున్నట్లు చెప్పారు.

కరేడులోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి దేవస్థానం రాజగోపుర నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరికమేరకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి, తానే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటానని చెప్పారు.రాష్ట్రంలో 5 వేల ఆలయాలను పునర్ నిర్మిస్తున్నామని, మరో 800 ఆలయాలను పునరుద్ధరిస్తున్నామని మంత్రి రామ నారాయణరెడ్డి తెలిపారు. ఒక కాలయానికి 20 నుంచి 40 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. టీటీడీ సహకారంతో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నిధులు కేటాయిస్తున్నట్లు తెలియజేశారు.

ప్రకాశంజిల్లాలో 13 భజన మందిరాల నిర్మాణం కోసం 2.40 కోట్లు మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. జిల్లాలో దీప ధూప నైవేద్యాల కింద 214 ఆలయాలకు ప్రతినెలా 2.54 కోట్లు ఇస్తున్నట్లు చెప్పారు. అలాగే 53 ఆలయాల పునర్నిర్మాణానికి 54.57 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దేవరపల్లి సుదీష్ చంద్రారెడ్డి దంపతులు, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి





కందుకూరు, :
ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచి566 మార్కులు సాధించిన గుడ్లూరు మండలం కర్లపాలెం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ భువనేశ్వరి కుమారి ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువుల్లోనూ రాణించి మంచి స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులకు, సొంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆ విద్యార్థినికి సూచించారు. అనంతరం కొక్కిలిగడ్డ భువనేశ్వరి కుమారి కి గుడ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర రావు తో పాటు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. ఉలవపాడు మండలం కరేడు గ్రామానికి చెందిన నాయుడుగౌతమ్ కృష్ణ ఉలవపాడు సాయి విద్యాసంస్థల్లో చదువుతూ 577 మార్కులు సాధించి సత్తా చాటుకున్నాడు. దీంతో గౌతం కృష్ణ ను స్నేహితులు, బంధువులు ఆ విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# కందుకూరు అభివృద్ధికి చిరునామా ఇంటూరి

### -కనిగిరి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం



కందుకూరు,
ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మానస పుత్రికైన రోడ్ల విస్తరణ పనులు ఆదివారంనాడు సైతం శరవేగంగా జరుగుతున్నాయి. కనిగిరి రోడ్డు విస్తరణ పనులు రాత్రి పగలు అనే తేడా లేకుండా శీఘ్రముగా జరుగుతున్న నేపథ్యంలో, కందుకూరు పట్టణ ప్రజలు ఇంటూరి మార్కు పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం రెండు సంవత్సరాల తన పాలనా కాలంలో వందలాది కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కార్య దక్షతను నియోజకవర్గ ప్రజలు వేనోళ్ళ కొనియాడుతున్నారు







